హోంమంత్రికి జామా మసీదు కమిటీ సన్మానం

హోంమంత్రిని సన్మానిస్తున్న ఆమనగల్లు జామా మసీదు కమిటీ సదర్ మాసూమ్

ఆమనగల్లు, సెప్టెంబర్10, ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర హోంమంత్రి మహ్మద్ అలీని శనివారం ఆమనగల్లు జామా మసీదు కమిటీ సత్కరించారు. మసీదు సదర్ ఎండి మాసూమ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, మైనార్టీ ముస్లీం యువకులు కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డిల సమక్షంలో హోంమంత్రి మహ్మద్ అలీ, మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ ఇంతియాజ్‌లను కలుసుకుని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తోటగిరియాదవ్, రజాక్, జబ్బార్, జానీపాష, నయూమ్, అక్రమ్, రఫూఫ్ తదితరులు ఉన్నారు.

వృద్ధులపైన దాడులకు పాల్పడితే కఠినమైన చర్యలు :ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త: డబ్బుల కోసం గాని ఆస్థుల కోసం గాని మరే ఇతర కారణాలతో జిల్లాలో ఎవరైన వృద్దుల పైన దాడులకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకో వడం జరుగుతుందని జిల్లా ఎస్‌పి కోటిరెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ పెద్దలను గౌరవించాలి కాని అవమానించవద్దని అన్నారు. ఎవరు కూడా మానవత్వాన్ని మంటకలిపే పనులు చేయవద్దని అన్నారు.తల్లిదండ్రులను చూసుకునే భాధ్యత పిల్లలపైన ఉంటుందని, కావున ప్రతి ఒక్కరు తమ తలిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులను ఇంట్లో నుంచి వెళ్ళగొట్టి, వారి పోషణ చూసుకోకుండా వారిని ఇబ్బందులకు గురిచేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పై విధంగా ఎవరైన ఇబ్బందులు పడుతున్నట్లు అయితే వెంటనే వారు నేరుగా తనను సంప్రదించాలని అన్నారు. ఇతరులకు ఇట్టి విషయాలు తెలిసిన వారు పోలీసు అధికారులకు తెలుపాలని అన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులందరు కూడా ఇట్టి విషయాలపై దృషిసారించాలని అన్నారు.

బస్తీ దవాఖానలో వైద్య సేవలను వినియోగించుకోవాలి

-ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి: మంత్రి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బస్తీ దవాఖానలను అందుబాటులోకి తెచ్చిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 16వ వార్డులోని బాలాజీనగర్‌లో రూ.13 లక్షలతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌తో కలిసి మంత్రి కొబ్బరికాయలు కొట్టి బస్తీ దవాఖానను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. బస్తీ దవాఖానలో పేదలకు అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందుతాయని వినియోగించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రజాసంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. బస్తీ దవాఖాన ఏర్పాటుకు సహకరించిన వైద్య, మున్సిపల్ అధికారులు, సిబ్బందిని మున్సిపల్ చైర్‌పర్సన్ శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీవైస్‌చైర్మన్ పూస వెంకటేశ్, డిఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్, డిప్యూటి డిఎంహెచ్‌ఓ నారాయణరావు, మున్సిపల్ కమీషనర్ ఎన్.వసంత, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, డిపిఓ (ఎన్‌హెచ్‌ఎం) మంజుల, నారపల్లి వైధ్యాధికారులు యాదగిరి, అనిల్‌కుమార్, బస్తీదవాఖాన ఇంచార్జ్ వైద్యురాలు శ్రావ్య, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మేనేజర్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, మైసమ్మగుట్ట డైరక్టర్లు కందకట్ల పద్మారెడ్డి, బొక్క జంగారెడ్డి, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, నాయకులు బర్ల రాధాకృష్ణ, బర్ల హరిశంకర్, వైద్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో బస్తీ దవాఖానను ప్రారంభిస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



వైద్యాధికారులు, సిబ్బందితో మంత్రి మల్లారెడ్డి

దంచికొడున్న వానలు... నష్టపోతున్న పంటలు

-అతివృష్టి కోరల్లో అన్నదాతలు

మర్పల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : వ్యవసాయ రంగాన్ని నమ్ముకొని జీవిస్తున్న రైతులకు ఏటా అతి వృష్టి అణవృష్టితో రైతులు నాష్టలు చవి చుస్తు ఉన్నారు.వార్షలు ఎక్కువైన తక్కువైన పట్టలు నష్ట పోతున్నమని రైతులు అంటూన్నారు.ఈ సంవత్సరం జూన్ మాసం నూండి ఎడాతెరిపి లెని వార్షలతో పంట పోలాలు నీట మునిగి రైతులు నష్టాలు చవిచూస్తున్నారు.మండలంలోని పిల్లిగుడ్లా గ్రామంలో నిన్న కూరిసిన భారి వర్షానికి లోతట్టు పంట పోలాలు నీట మునిగాయి పంట పోలాల నుండి నీరు ప్రవహించడంతో ప్రత్తి,పెసరా,మొక్కజోన్న పంటలు తివ్రంగా నష్టా పోయాయని రైతులు తెలిపారు.ఈ సారి భారి వార్షలాతో పంటలు పండే అవకాశం లెకుండా పోయిందని పంటపోలాలో నీరు చేరడంతో పంటలులెరుపెక్కి ఎదుగుదల తగ్గిందని రైతులు అంటున్నారు.భారి వర్షలాతో పంటు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించి తమను అదుకోవాలని రైతులు కోరుతున్నారు.

దాటికి నెలకోరిగిన పత్తి పంట నీట మునిగిన పత్తి పంట

పెత్తందారులను తరిమికొట్టిన ఘనత చాకలి ఐలమ్మది : వీర్లపల్లి శంకర్

ఐలమ్మకు నివాళులర్పించి మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్.

షాద్‌నగర్, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త) : పెత్తందారుల పెత్తనాన్ని సమూలంగా రూపుమాపి, వారి అన్యాయాలకు అడ్డుగా నిలిచి ఎందరికో ఆదర్శంగా నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్, సీపీఎం, బీఎస్పీ, రజక సంఘం తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై చాకలి ఐలమ్మకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియతో మాట్లాడుతూ... ఐలమ్మ ఆశయాల అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని, ఆమె ధైర్యాన్ని అందిపుచ్చుకొని ప్రతి ఒక్కరు వీరులుగా మారి నియంతలను తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ పౌరుషాల గడ్డ అని తెలంగానలో అన్యాయాలను, అరాచకాలను భరించకూడదని సూచించారు. అనంతరం రజక సంఘం ఆద్వరర్యంలో వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాజు, బీఎస్పీ రాములు, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం, సీతారాం, నెహ్రూనాయక్, సింగిల్ విండో డైరెక్టర్ అంజియాదవ్, హాజిపల్లి ఉప సర్పంచి సుదర్శన్, శరత్, రజక సంఘం అధ్యక్షుడు నందిగామ రామచద్రయ్య, రజక సంఘం తాలూకా అధ్యక్షుడు పెంటయ్య, ప్రదాన కార్యదర్శి లింగారెడ్డిగూడ ఆశోక్, తట్టేపల్లి రాములు, జంగం జగనయ్య, జుట్టు బాలరాజు, నరసింహా, నందిగామ శ్రీను, మల్లేష్, నర్సింహులు, చంద్రయ్య, జంగయ్య, నరసింహా, ఆంజనేయులు, నవీన్, శేఖర్, శ్రీనివాసులు, శ్రీనాథ్, దేవగిరి రామకృష్ణ, బొగ్గుల అంజయ్య రమేష్, అప్పారెడ్డిగూడెం సురేష్, యాదయ్య, పాపిరెడ్డిగూడెం యాదయ్య, కక్కులూరు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్‌దే విజయం : ఎమ్మెల్యే గుర్కా

టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకుంటున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, సెప్టెంబర్10, ప్రభాతవార్త: తెరాస ప్రభుత్వం అందిస్తున్న సుస్థిర, సమర్థవంతమైన పాలన పట్ల ఆకర్షితులై ప్రజలు పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుబి.క్షంగా ఉందని మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయని ఆయన కొనియాడారు. ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ ఆధ్వర్యంలో ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామానికి చెందిన బిజేపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన దాదాపు 70మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర హోంమంత్రి కార్యక్రమ నంతరం నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ ఠాకూ ర్ బాలాజిసింగ్‌తో కలిసి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ పార్టీ కండువ కప్పి వారిని టిఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను కొనియాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ విశ్వాసంతో రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ రికార్డు స్థాయిలో సభ్యత్వాలు కల్గిఉందన్నారు. వచ్చే ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసి తెలంగాణలో రికార్డు సృష్టిస్తుందన్నారు. ప్రజాబలం ముందు విపక్షాలు ఎన్ని కుట్రలు పన్నిన ఫలించవని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పత్యనాయక్, నిరంజన్ గౌడ్, సయ్యద్ ఖలీల్, జయరాంనాయక్, ప్రసాద్, కమటం వెంకటయ్య, విఠాయి పల్లి రమేశ్, ఎనుముల రమేశ్, వస్పుల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

సమరయోధులను స్మరించుకోవడం అవశ్యం

స్వాతంత్ర్య సమరయోధుడు షోయబుల్లాఖాన్ కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడుతున్న కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తదితరులు.

పోచారం మున్సిపల్ సంస్కతి టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున్న స్వాతంత్ర్య సమరయోధుడు షోయబుల్లాఖాన్ కుటుంబ సభ్యులతో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 యేండ్లు పూర్తయిన సందర్భంగా తెలంగాణలోని స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కేంద్ర ప్రభుత్వ సంస్కతిక టూరిజం శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ సంస్కతి టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున స్వాతంత్ర్య సమరయోధుడు

-స్వాతంత్ర్య సమరయోధుడు షోయబుల్లాఖాన్ కుటుంబ సభ్యులను కలిసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

షోయబుల్లాఖాన్ కుటుంబ సభ్యులను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం కలిశారు. ఈ సందర్భంగా దేశం కొరకు షోయబుల్లాఖాన్ పోరాట స్మతులను కుటంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సెప్టెంబర్ 17 న నగరంలో జరిగే తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా షోయబుల్లాఖాన్ కుటుంబ సభ్యులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్. ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు మోహన్ రెడ్డి, మల్లారెడ్డి, జిల్లా నాయకులు గుండ్ల ఆంజనేయులు, హైమా రెడ్డి, జిల్లా బీజేపీ బీసీ సెల్ అధ్యక్షుడు మున్సిపల్ కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమ, ఘట్‌కేసర్ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు మెట్టు నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రిటన్ రెండవ ఎలిజబెత్ మహారాణి మరణం పట్ల సంతాపం తెలిపిన నాయకులు

-ఆమె ప్రారంభించిన షాపింగ్ కాంప్లెక్స్ వద్ద నివాళులు

శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త సుమారు 70ఏళ్ల పాటు బ్రిటన్ రెండవ ఎలిజబెత్ మహారాణిగా కొనసాగి వయోభారం, అనారోగ్యంతో ఉండి మృతిచెందటం పట్ల దేవరయాంజాల్ గ్రామంలో ఆమె చిత్రపటం ఏర్పాటు చేసి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ గ్రామంలో పలువురు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆమె దేవరయాంజాల్‌కు 38ఏళ్ల కిందట విచ్చేసి ప్రారంభించిన షాపింగ్ కాంప్లెక్స్ వద్దనే ఆమె చిత్రపటం ఏర్పాటు చేసి పలువురు నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపి నివాళులు అర్పించి నాటి జ్ఞాపకాలను స్మరించారు. గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని, ఎస్సీ కమ్యూనిటీహాల్‌ను, వీకర్‌సెక్షన్ కాలనీని, రోడ్లను,సైడ్ డ్రైనేజీలను నిర్మించగ వాటిని ఆమె విచ్చేసి ప్రారంభించారని, అదే విధంగా గోబర్‌గ్యాస్, బయోగ్యాస్ వాటిని ప్రారంభించారని నాటి గ్రామ సర్పంచు పీసరి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గ్రామ రామాలయంను సందర్శించి ఆమె పూజలు చేశారని అన్నారు. గ్రామాన్ని ఎలిజబెత్‌రాణి సందర్శించి దేశ చరిత్రలో నిలిపారని ఆయన అన్నారు. ఆమె ప్రారంభించిన అభివృద్ధి పనులు వినియోగంలోనే ఉన్నాయని అన్నారు. బ్రిటన్ రెండవ ఎలిజబెత్ మహారాణి దేవరయాంజాల్ గ్రామాన్ని సందర్శించి గ్రామానికి చరిత్రలో నిలిపారని నాటి గ్రామ సర్పంచు పి.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆమె సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవరయాంజాల్ గ్రామ మాజీ సర్పంచు పీసరి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు బి.జైపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు టి.శంకర్‌గౌడ్, ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, మున్సిపాల్టీ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పి.లక్ష్మి నారాయణ, మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌యాదవ్, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్.హరిగోపాల్, రామాలయం మాజీ ధర్మకర్త పి.నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి.జగన్, ఎన్.మల్లేశ్‌గౌడ్, ఎన్.శ్రీనివాస్, ఎస్.దుర్గయ్య, పలువురు నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

దేవరయాంజాల్‌లో నాడు బ్రిటన్ రెండవ ఎలిజబెత్ మహారాణి షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన చోట ఆమె చిత్రపటం పెట్టి ప్రగాఢ సంతాపం తెలిపిన అప్పటి సర్పంచు పీసరి శ్రీనివాస్‌రెడ్డి, పలువురు నాయకుల దృశ్యం

గణనాథునికి వీడ్కోలు

-అంబరాన్నంటిన నిమజ్జనోత్సవ సంబరాలు

నందిగామలో నిమజ్జననోత్సవం శోభాయాత్ర ముందు పూజలు చేసిన సర్పంచ్ తదితరులు

నందిగామ సెప్టెంబర్10,ప్రభాతవార్త : మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని నిమజ్జనోత్సవ శోభాయాత్ర ఊరెగింపు అంబరాన్నంటింది.పదకొండు రోజులుగా దేదీప్యమానంగా పూజలందుకున్న వినాయకుని శోభయాత్ర ముందు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. నిమజ్జనోత్సవ సంబరాలో చిన్న,పెద్ద,ముసలి ముతక వయోతారతమ్య బెదం లేకుండా ఊరేగింపు సంబరాల్లో పాల్గొన్నారు.యువతి యువకుల కేరింతల మధ్య,బాజా భజంత్రీలతో ఆట పాటల మధ్య టపాకాయలు కాలుస్తూ శోభాయామానంగా సాగి సమీపంలో ఉన్న అంబపురం చెరువులో నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు.నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగేందుకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య నేతృత్వంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించి విజయవంతం చేశారు. ఈ వేడుకల్లో జడ్పివైస్ చైర్మన్ ఈగ గణేష్,ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్,నాయకులు నెరెళ్ల బాల్ రెడ్డి,బి.శ్రీనివాస్ రెడ్డి,ఈశ్వర్ యాదవ్,లింగం గౌడ్,పాల్మకుల పెంటయ్య,తుప్పుడు నర్సింలు,రాజీవ్‌రెడ్డి ,రాంబాబు,జాంగారి రాములు,కోర్న గోపాల్,ఎర్రగారి రమేష్, చెన్నగళ్ల సంజీవ,ప్రశాంత్ రెడ్డి.గ్రామస్థులు,ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బంధు,పింఛన్ డబ్బులు కోసం తండ్రిని వేధిస్తున్న కుమారుడు

తండ్రిని కర్రతో కొడుతున్న కుమారుడు చంద్రయ్య

దొమ సెప్టెంబర్10,ప్రభాతవార్త : రైతబంధు, పింఛన్ డబ్బులు ఇవ్వలేదని తండ్రిపై కొడుకు దాడి చేసిన సంఘటన వికారాబా ద్ జిల్లా దొమ మండల పరిధిలోని బస్ పల్లి గ్రామంలో జరిగింది.ఎస్ఐ విశ్వజన్ తెలిపిన వివరాల ప్రకారం ....బస్‌పల్లి గ్రామానికి చెందిన తెలుగు రామయ్య (78) ముగ్గురు కుమారులు పట్టించుకోకపోవడంతో సంవత్సరం నుండి పొలం దగ్గర గుడిసె వేసుకుని అక్కడే ఉంటున్నాడు.నాలుగు రోజులుగా చిన్న కుమారుడు అయిన చంద్రయ్య తన తండ్రికి వచ్చిన పింఛన్ ,రైతుబంధు డబ్బులు ఇవ్వాలని వేధిస్తూ కట్టెలతో, చేతులతో కొడుతున్నాడు.దీంతో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో శనివారం దోమ పోలీసులు కుమారుడు చంద్రయ్యను అదుపులోకి తీసుకొని విచారణ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పురిటి నొప్పులతో వెళ్లిన గర్భిణీ మృతి...

-శిశువు క్షేమం..తల్లి మృతి.
-వైద్యుల నిర్లక్షమే బాలింత మృతి కారణమంటూ బంధువుల ఆందోళన

వికారాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : పురిటి నొప్పులతో బాధపడుతున్న నిండు గర్భిణీని పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్ళారు. దాదాపు 10 గంటల పాటు ఆసుపత్రిలో చేర్పించుకని చికిత్స చేశారు. పండంటి శిశువుకు జన్మనిచ్చి తల్లి మృతి చెందింది. బాలింత మృతికి కారణం వైద్యుల నిర్లక్ష్యమేనంటూ మృతురాలు బంధులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. ఈ సంఘటన వికారాబాద్ మున్సిపల్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన మృతురాలు బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మండలం మైలారందేవరంపల్లి గ్రామానికి చెందిన కొమ్మని రమాదేవి(22)కి శుక్రవారం రాత్రి పురుటి నొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు వికారాబాద్ పట్టణంలోని మెడిక్యూర్ ఆసుపత్రికి ప్రసవం నిమిత్తం తీసుకువచ్చారు. అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఆసుపత్రి వైద్యులు సిజేరియన్ చేయడంతో పండంటి మగ బిడ్డ పుట్టాడు. తల్లి రమాదేవి ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆసుపత్రి వైద్యులు కాస్తా హడావుడి చేసి బాలింత రమాదేవి మరణించిందని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఇప్పటి వరకు బాగానే ఉందని చెప్పి, ఇప్పుడే ఎలా మరణిస్తుంది అంటూ మృతురాలు కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. దీంతో ఆసుపత్రి సిబ్బంది, మృతురాలి బంధువుల మధ్య తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఆసుపత్రికి చేరుకుని ఇరువురిని శాంతింప చేసి నచ్చచెప్పారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఆసుపత్రి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మృతురాలు రమాదేవి

రమాదేవికి పుట్టిన మగ శిశువును లాలిస్తున్న కుటుంబ సభ్యులు

దేవాలయ అభివృద్ధికి దాతల సహకారం అవసరం

నూతన పరిపాలన భవనంలో కుర్చీలో కూర్చొబెట్టి ఆశీర్వదించిన దేవాదాయ కమిషనర్ అనిల్‌కుమార్

కీసర, సెప్టెంబర్10,ప్రభాతవార్తః కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అవసరమని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్ అన్నారు.శనివారం కీసర గుట్టలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలను అభివృద్ధి పరచడానికి ఎన్నో నిధులను విడుదల చేసిందన్నారు.అనంతరం నూతనంగా నిర్మించిన పరిపాలన భవనములో కార్యనిర్వహణ అధికారి ఛాంబర్‌లో సుధాకర్‌రెడ్డిని సీట్లో కూర్చోబెట్టి ఆశీర్వదించారు.అంతకు ముందు కమీషనర్‌కి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

అన్నోజిగూడలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించిన మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

హకీంపేట్,సింగాయిపల్లి గ్రామాల వద్ద తెలంగాణ ఉద్యమనాయకురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పలువురు నాయకులు

ఘటకేసర్‌లో

ఘటకేసర్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు బహుజన వర్గాలకు స్ఫూర్తిదాతగా నిలిచిన వ్యక్తి చాకలి ఐలమ్మయని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 37 వ వర్ధంతి వేడుకలు శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రజకార్లకు వ్యతిరేకంగా పోరాడిన మహిళా నాయకురాలు ఐలమ్మయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, టీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, జితేందర్ నాయక్, సింగారం సహదేవ్, సింగారం మహేశ్ ప్రశాంత్, గాంధారి అశోక్, నవీన్, ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండలంలో

శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త : హకీంపేట్,సింగాయిపల్లి గ్రామాల వద్ద తెలంగాణ ఉద్యమనాయకురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగ ఆమె చిత్రపటానికి తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్ రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్,సింగాయిపల్లి గ్రామాల వద్ద ఆమె చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాల వేసి ఆయనతో పాటు పలువురు నాయకులు, రజకసంఘం నాయకులు పాల్గొని ఆమెకు నివాళులు అర్పించారు.

మేడ్చల్‌లో

మేడ్చల్, సెప్టెంబర్ 10. ప్రభాతవార్త ః తెలంగాణ రైతాంగ సాయుద పోరాటాలు రగులించిన చాకలి ఐలమ్మ తెలంగాణ ముద్దుబిడ్డ అని పలువురు నేతలు అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి కార్యాలయంలో నేతలు ఆమె చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, హేమంత్‌రెడ్డి, బాలరాజు, జైపాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడుదేవేందర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ చైర్మన్ రవీందర్‌గౌడ్, టీఆర్ఎస్‌మున్సిపల్ అధ్యక్షుడు సంజీవగౌడ్, నాయకులు జనార్ధన్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, మధుసూధన్,అశోక్, నర్సింగ్ యాదవ్, సురేష్, నాగేష్, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మేడ్చల్ నాయకులు, కౌన్సిలర్లు

భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికోసం పోరాడిని వీరనారి చాకలి ఐలమ్మ అని పలువురు మేడ్చల్ నాయకులు, కౌన్సిలర్లు అన్నారు, చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మేడ్చల్‌లోని అంబెద్కర్ విగ్రహం వద్ద ఆమో చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగాపలువురు మాట్లాడుతూ తమ పంట పోలాన్ని కాపాడుకోవడం కోసం దొరల నడ్డి విరిచివారి ఆగడాలకు ఎదురొడ్డి, కొంగు నడుముకు చుట్టి కొడవలి చేత బట్టుకుని శివాంగిలాపోరాడిందని అన్నారు. బాంచన్ దొర అన్నవారిని విప్లవ భావాలు నేర్పిన నిప్పుకొలిమిఐలమ్మ అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మణికంఠ, జాకెట్ దేవ, స్వామి యాదవ్, సముద్రం సాయి, నాయకులు రవీందర్‌రెడ్డి, సాటె నరేందర్, విష్ణుచారీ, సంజీవరావు,విక్రం, మోనార్క్ , రామకృష్ణ, శివ, శ్రీనివాస్, ప్రభాకర్, రఫి, పాష, విజయ్, మహేందర్‌తదితరులు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో నాయకులు పోచయ్య, మేడ్చల్‌ఫ మాజి ఉప సర్పంచ్ నర్సింహరెడ్డితదితరులు మేడ్చల్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటం ముందినివాళులర్పించిన నేతలు

మేడ్చల్ అంబేద్కర్ విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించిన నేతలు

అన్ని దానాల్లో కెల్ల అన్నదానం మహాగొప్పది

కీసర యాదవ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని దగ్గర అన్నదానం చేస్తున్న వార్డు 4వ వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి

కీసర,సెప్టెంబర్10,ప్రభాతవార్తః

అన్ని దానాల్లో కెల్ల అన్నదానం మహాగొప్పదని కీసర గ్రామ పంచాయతీ 4 వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రమైన కీసరలోని యాదవ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ వినాయకుడి మండపాల వద్ద అన్నదానం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్,నాయకులు నల్ల మధుసూధన్‌రెడ్డి,చిక్కుడు రమేష్,దయానంద్‌గౌడ్,మల్లేష్‌యాదవ్,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత చాకలి ఐలమ్మ

మేడ్చల్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు

మేడ్చల్, సెప్టెంబర్ 10. ప్రభాతవార్త ః

తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికిన వీరవనితచాకలి ఐలమ్మ అని రజక సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పంజగారి అంజనేయులు అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శనివారం మేడ్చల్ పట్టణంలోని ఆమె విగ్రహానికి రజక సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ఆదిపత్య పెద్దందారి విదానాలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవ పోరాటానికి నాంది పలికి దొరలను గడీల నుంచి ఉరికించిన ధీశాలి చాకలి ఐలమ్మ అన్నాడు. భూమి నాది పంట నాదేమద్యల దొలర పెత్తన మేమిటని పిలుపునిచ్చి రైతుల్లో, కూలీల్లో బానిసత్వపు ఆలోచనలనుఆమె తుదముట్టించిందని అన్నాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సంజీవరావు, పోచయ్య, వేణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

-విగ్రహదాత అన్నంరాజు రాధా రాములు

నాగారం సెప్టెంబర్10,ప్రభాతవార్త :

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ.వార్డులో అన్నంరాజు రజక సేవ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.శనివారం చాకలి ఐలమ్మ 37వ ,వర్ధంతి సందర్భంగా రజక కులస్తులతో కలిసి నాయకులు ధోబీఘాట్ వద్ద ఆమె విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వెట్టి చాకిరి విముక్తికై అలుపెరగని పోరాటం చేసిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ సేవలు గొప్పవి అన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత అన్నంరాజు రాధా రాములు,మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,స్థానిక కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ ,మోకు జగన్ మోహన్ రెడ్డి,కౌకుంట్ల అనంతరెడ్డి,పంగ హరిబాబు ,వెంకట్ రెడ్డి,అన్నంరాజు శ్రీనివాస్,అన్నంరాజు సురేష్,పట్టణ పార్టీ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్,భాషాబాయ్,మామిళ్ల శ్రీనివాస్,బిజెపి నాయకులు కందాడి సత్తిరెడ్డి,బైరెడ్డి,మల్లారెడ్డి,సంఘం అధ్యక్షుడు అన్నంరాజు,గంగయ్య, ఉపాధ్యక్షులు వెంకటేష్,ప్రధాన కార్యదర్శి మధు,రాఘవ, సత్యనారాయణ, కోశాధికారి రవి కుమార్, రాములు, మల్లేష్,సత్యనారాయణ, శ్రీనివాస్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ సేవలు చిరస్మరణీయం

-చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య- మాజీ ఎమ్మెల్యే రత్నం- డిసిసి మాజీ అధ్యక్షుడు వెంకట్‌స్వామి

చేవెళ్లలో ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వెస్తున్న మాజీ ఎమ్మెల్యే రత్నం

చేవెళ్లలో ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వెస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ళ,సెప్టెంబరు 10, ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చేసిన తెగింపు చిరస్మరణీయమని,ఐలమ్మ లేకుంటే సాయుధ పోరాట చరిత్రనే లేదని,ఎంతో మందికి స్ఫూర్తి దాతగా చరిత్రలో నిలిచిపోయారని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య-మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం,డిసిసి మాజీ అద్యక్షుడు పడాల వెంకట్‌స్వామి అన్నారు. శనివారం చేవెళ్ళ మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య-మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం,డిసిసి మాజీ అద్యక్షుడు పడాల వెంకట్‌స్వామిలు పూల మాలలు వెసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య-మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం,డిసిసి మాజీ అద్యక్షుడు పడాల వెంకట్‌స్వామిలు మాట్లాడుతూ రైతులను, కూలీలలను ఏకం చేసి ఉద్యమంవైపుకు మళ్ళించిన విరవణీతగా చరత్రలో నిలిచిపోయారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం 1947లో వస్తే తెలంగాణకు 1948 సెప్టెంబరు 17న వచ్చిందని, నిజాం పాలనలో రజకార్ల ఆరాచకాలను ఎదురోడ్డి పోరాడిన వీరవనిత ఐలమ్మ స్ఫూర్తిగా ప్రభుత్వం సెప్టెంబరు 17న అధికారంగా ప్రకటించాలన్నారు. సామాన్యులు తిరగబడితే చరిత్ర ఎలా ఉంటుందో దానికి నిదర్శనం చాకలి ఐలమ్మ జీవితమన్నారు. నిరంకుశత్వం రాజమెలినప్పుడు తెలంగాణ ప్రజలు తిరగబడే సాంప్రాదాయం తెలంగాణ ప్రజలకు ఉందన్నారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం సెప్టెంబరు 17న అధికారికంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, వైస్ ఎంపిపి శివప్రసాద్,మాజీ ఎంపిపి బాల్‌రాజ్, కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం, నాయకులు మంగళి యాదగిరి, బేగరి నర్సింలు, గుడ్డెన్నోళ్ల మాణిక్యం, పాండు, రామస్వామి, ప్రభులింగం, శర్వలింగం, సిహెచ్ రాజేష్,క్రిష్ణ, శ్రీనివాస్‌గౌడ్, మహేశ్వర్‌రెడ్డి,మద్దెల శ్రీనివాస్, గుండాల రాములు, గంగి యాదయ్య, పెంటయ్య,జె.మల్లేష్,సాకలి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయకుని నిమజ్జనం వేడుకలు

.వినాయక నిమర్జనంలో పాల్గొన్న యువకులు.

బొంరాస్‌పేట్,సెప్టెంబర్10,ప్రభాతవార్త ః

బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా వినాయకునికి ప్రజలు శనివారం నాడు ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆటపాటలతో ఉరేగింపుగా గ్రామాల్లో తిరుగుతూ సమీపంలో ఉన్న చెరువులో డప్పుచప్పులతో ఉరేగింపుగా బయలుదేరి వినాయకుని విగ్రహాలను నిమర్జనం చేశారు.మండల పరిధిలోని 9వ రోజు దేవులానాయక్ తాండ,ఏర్పుమళ్ళ తదితర గ్రామాల్లో ఘనంగా వినాయకుడి నిమర్జన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు నేహ్రూనాయక్,దేవేందర్‌నాయక్,రవినాయక్,శ్రీనివాస్,సంతోష్,రవీందర్,సూరయ,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

కొర్రెముల ఎస్‌పీ కాలనీలో వినాయకుడి వద్ద అన్నదానం

కొర్రెముల ఎస్‌పీ కాలనీలో జరిగిన వినాయకుడి పూజల్లో పాల్గొన్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్.

ఘటకేసర్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

మండలంలోని కొర్రెముల ఎస్‌పీ కాలనీలో వినాయకుడి మండపం వద్ద శనివారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్ పాల్గొని స్వామివారికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు ఎరుకుల దుర్గారాజు గౌడ్, నాయకులు బొడ్డు నాగార్జున, కాలనీ అధ్యక్షుడు ఆంజనేయులు యాదవ్, పి. మల్లేశ్, గోవర్ధన్, ఫకీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలుడికి సర్పంచ్ వినికిడి యంత్రం

ఘటకేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: ఘటకేసర్ మండలం చౌదరిగూడలో అనాథ బాలుడికి సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ వినికిడి యంత్ర ం అందజేశారు. వైష్ణవినగర్‌లోని జాయ్ పౌండేషన్‌లో ఉంటున్న అనాథ బాలుడు వెంకటాచారీ గత కొన్ని సంవత్సరాలుగా వినికిడి లోపంలో ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయాన్ని ఫాస్టర్ సురేందర్‌పాల్ సర్పంచ్ దృష్టికి తీసుకురాగా మంత్రి మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్ శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రూ.45,000లు వెచ్చించి వినికిడి యంత్రం కొనుగోలు చేసి బాలుడి చెవికి బిగించారు.

అనురాగ్ వర్సిటీ ఉరివేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

ఘటకేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: అనుమానాస్పదస్థితిలో చీరతో ఉరి వేసుకొని ఓవిద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘటకేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కొమురంభీం అసిఫాబాద్ జిల్లా బైంసాకు చెందిన ధర్మపురి అనే వ్యక్తి కూతురు పబ్బు షాలిని (21) శుక్రవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా 100 డయల్ ద్వారా ఘటకేసర్ పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఘటకేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ జోడిమెట్ల కార్తికేయ ఎన్ క్లేవ్ 3-డి/109 ఇంట్లో శాలిని స్నేహితురాళ్లతో కలిసి అద్దెకు ఉంటూ అనురాగ్ విశ్వవిద్యాలయంలో బిటెక్ 4వ సంవత్సరం చదువుతున్నది. స్నేహితురాళ్ల మధ్య గొడవ జరగడంతోనే శాలిని తీవ్ర మనస్థాపం చెంది ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘటకేసర్ ఇన్‌స్పెక్టర్ ఎన్.చంద్రబాబు తెలిపారు.

ప్రయాణికుల కోసం మరో అడుగు ముందుకు

నాగారం సెప్టెంబర్10, ప్రభాతవార్త : ఉబర్ యాప్ ఇప్పుడు మరో ముందడుగు వేసింది.ప్రయాణికుల సౌకర్యార్థం ఎప్పటికప్పుడు కొత్త ఆవిష్కరణలు ప్రవేశపెట్టే ఉబర్ ఇప్పుడు గుర్‌గ్రామ్ ప్రయాణికుల కోసం మొదటిసారి ఒక ప్రజారవాణా వ్యవస్థతో భాగస్వామ్యం కుదుర్చుకుంది.(జిఎంసిబిఎల్)తో ఇవాళ తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది.దీని వల్ల ఇక నుంచి ప్రయాణికులు ఉబర్ యాప్‌ని ఉపయోగించి గుర్‌గ్రామ్ పబ్లిక్రాన్స్ పోర్టుస్సులలో తమ సీట్లను బుక్ చేసుకోవడం మరియు చెల్లింపులను డిజిటల్‌గా చేయడం సాధ్యమవుతుంది.మొదటగా ఈపైలెట్ ప్రాజెక్ట్ గుర్‌గ్రామ్ ఎన్‌జీఎసీ బస్సుల్లో రద్దీ ఎక్కువ ఉండేసమయాల్లో మొదటి రెండు మార్గాలలో ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది.

గణపతి లడ్డూ వేలం రూ.80 వేలు

-ఘనంగా ఊరేగింపు..నిమజ్జనం

ఘటకేసర్ సాయినగర్‌లో వినాయకునికి పూజలు చేస్తున్న నిర్వహకులు

ఘటకేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

ఘటకేసర్ మున్సిపల్ సాయినగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకునికి శనివారం ఘనంగా పూజలు జరిపారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గత 11 రోజులుగా నిత్యపూజలు చేస్తున్న గణపతిని ఘనంగా ఊరేగించి నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా సాయినగర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేయగా ప్రజలు వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం యువకులు ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విఘ్నేశ్వరస్వామి చేతిలో నిత్య పూజలందుకున్న లడ్డూను వేలం వేయగా దేశం రవీందర్‌గౌడ్ రూ.80,000లకు దక్కించుకున్నారు. అనంతరం గణనాధుడిని బ్యాండ్ మేళాలు, యువకుల నృత్యాల మద్య ఊరేగింపు జరిపి ఎదులాబాద్ లక్ష్మీనారాయణచెరువు మినిట్యాండ్‌బండ్‌లో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో దేశం ప్రభాకర్‌గౌడ్, పోత్కని మల్లికార్జునరాజు, దేశం జయరాంగౌడ్, కళ్లెం రాజుగౌడ్, కొమ్మిడి ప్రశాంత్‌రెడ్డి, వి.వెంకటేశ్‌గౌడ్, పి.శివ, డి.విఘ్నేష్, నిఖిల్, చందు, నందు, అభినాష్, అభిషేక్, అభి, పండు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా ఘటకేసర్ బాలాజీనగర్‌లో రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని సన్మానించి పూలమొక్కను అందజేస్తున్న మున్సిపల్ వైస్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు రమాదేవి, శశికళ, నర్సింగ్‌రావు (ప్రభాతవార్త-ఘటకేసర్)

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

కొహేడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: దేశానికే అదర్శంగా అసరా పెన్షన్లు నిలుస్తాయని..అర్హులైన ప్రతి ఒక్కరికీ అసరా పెన్షన్ అందిం చడం జరుగుతుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్‌కుమార్ అన్నారు. కొహేడ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసరా పెన్షన్ లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. కొహేడ మండలంలో గతంలో 7002 పెన్షన్ లబ్దిదారులు ఉండగా ప్రస్తుతం మరో 1269 మందికి నూతనంగా పెన్షన్లు అందించడం జరుగుతుందన్నారు. అసరా పెన్షన్ డబ్బులు ప్రతి నెల నేరుగా లబ్దిదారుల ఖాతాలలో ప్రభుత్వం జమ చేస్తుం దన్నారు. కొహేడ మండలానికి అసరా పెన్షన్ల రూపంలో కోటి 77 లక్షల 87 వేల 336 ప్రతి నెల అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కీర్తన సర్పంచ్ పెర్యాల నవ్యదేవేందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి

మర్కుక్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త): అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికా హారాన్ని అందించి వాటి విలువలను వారికి తెలుపాలని సర్పంచ్ గడ్డం ప్రసాద్ సూచించారు. మండల పరిధిలోని యూసుఫ్‌ఖాన్‌పల్లి అంగన్ వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ గడ్డం ప్రసాద్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలిం తలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో లక్షల రూపాయలు వెచ్చించి పౌష్టికాహారం అందిస్తుందని, వీటిని బాలింతలు, గర్భిణీలు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు పండ్లు, పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి, ఏఎ న్ఎం స్వప్న, ఆశ వర్కర్ రాధిక, సిఎ కవిత, వార్డు సభ్యులు రామ చంద్రం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

రాయపోల్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : ఆనారోగ్యంతో బాధపడుతూ కార్పోరేట్ ఆస్పత్రులలో చికిత్స చేయించుకున్న నిరుపేద కుటుం బాలకు సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని కొత్త పల్లి గ్రామానికి చెందిప నాంపాని సందీప్‌కు 9500, అల్వాల రాజ వ్వకు 23000, కస్తూరి ఆంజయ్యకు 26000 వేల రూపాయల సిఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా శనివారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు వారికి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎంపీపీ అందజేసారు.కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టేంట్ నామసాని రాజు, నాయకులు మహేష్‌గౌడ్, రమేష్, విజయ్, మల్లేశం, పిడిచెటి స్వామి, పరుశురాములు,కనకయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్‌లో..

మర్కుక్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త): మర్కుక్ మండలకేంద్రానికి చెందిన లింగంపల్లి చందనకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంత్రి హరీశ్‌రావు సహాయ సహకారంతో మంజూరైన రూ.41,500 చెక్కును శనివారం లబ్దిదారునికి కుటుంబానికి స్థానిక సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని, ఇలాంటి అవకాశాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మర్కుక్ టిఆర్ఎస్ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు, టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సాయిని మహేష్, పా పోళ్ళ రాజు, నవీన్,కర్ణాకర్,మల్లేష్‌యాదవ్,మల్లేష్‌ముదిరాజ్,లింగం,శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

అరె కటికల అత్మీయ సభ కర పత్రం విడుదల

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :

అరె కటికల అత్మీయ సభ కర పత్రాన్ని జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం సంఘం నాయకులు అవిష్కరించారు.ఈ సందర్భంగా సిద్దిపేట అరె కటికల అభివృద్ధి సంఘం అధ్యక్షులు మధుసూదన్ దాదా మాట్లాడుతూ ఈనెల 20న మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కేంద్రంలోని నాగదేవత దేవాలయం సమీపంలోని నందాల వెంకట లక్ష్మీ గార్డెన్‌లో అరె కటికల అత్మీయ సభ నిర్వహించడం జరుగు తుందన్నారు. సభకు రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు , అరె కటికల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజభిం కర్ భూంపల్లి అశోక్ దాదా, సిద్దిపేట లోని ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. సభకు అరె కటికలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలన్నారు.

గణనాథుని సన్నిధిలో వైస్ చైర్మన్

విఠాయిపల్లిలో గణేశ్ ఉత్సవాలకు హాజరైన వైస్ చైర్మన్ తోట గిరియాదవ్

ఆమనగల్లు, సెప్టెంబర్10, ప్రభాతవార్త:

గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విఠాయిపల్లి గ్రామంలో కొలువుదీరిన గణనాథున్ని ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తోట గిరియాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువ బంజార యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథున్ని ఆయన దర్శించుకున్నారు. కాగా ఉత్సవ కమిటీ సభ్యులు తోట గిరియాదవ్‌ను శాలువా సత్కరించగా, ఉత్సవాలకు ఆయన విరాళం అందజేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నా

అలుపెరుగని పోరాటం చేసిన అమరజీవి చాకలి ఐలమ్మ

చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆమనగల్లులో చాకలి ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న ప్రముఖులు

పాలమాకుల గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

షాబాద్ మండలంలో

షాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : తెలంగాణ సాయుధపోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన అమరజీవి చాకలి ఐలమ్మ అని రజక సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం చంద్రయ్య తెలిపారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణలో భూస్వామ్య, జమీందారి వ్యవస్థను ఎదిరించి ఎన్నో త్యాగాలు చేసిన వీరనారీమణి చాకలి ఐలమ్మ నిజాం నవాబుల నియంతృత్వ పాలనలో సర్వస్వతంత్రులుగా, నిరంకుశులుగా వ్యవహరించిన జమీందార్లు, భూస్వాములు సామాన్య ప్రజలను దారుణంగా అణిచివేయడంతో పాటు వారి బ్రతుకులను చిన్నాభిన్నం చేసేవారు. అయిన ఆమె భయపడకుండా ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చి దున్నేవాడికె భూమి అనే నినాదాన్ని తీసుకువచ్చిందన్నారు. ఆమె ఉద్యమ స్ఫూర్తి పోరాట పటిమను నాడు ఎన్నో అవమానాలు, అత్యాచారాలకు గురవుతున్న మహిళలను ఉత్తేజపరిచి పోరాట పటిమనువెంచి వీరనారీమణులుగా ప్రజ్వరిల్లుటకు తోడ్పందన్నారు. ఈనాటి సమాజానికి ఒక ఉద్యమ జ్యోతి స్ఫూర్తిదాత భావితరాలకు చాకలి ఐలమ్మ చరిత్ర చాలా అవసరమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు తమ్మలి రవీందర్, రాము, శ్రీశైలం, రమేష్, మల్లేష్, భరత్, కిరణ్, యాదయ్య, ముస్తాఫ, వెంకటయ్య, రామస్వామి, సాజిత్, సత్తయ్య, వెంకటయ్య, బుగ్గరాములు, సాయి తదితరులు ఉన్నారు.

ఆమనగల్లు మండలంలో

ఆమనగల్లు, సెప్టెంబర్10, ప్రభాతవార్త: తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మని నాడు తెలంగాణలో అణచివేత ధోరణి ధైర్యంగా ఎదుర్కొన్న ధైర్యశీలి ఐలమ్మ జీవితం భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పలువురులు కొనియాడారు. శనివారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఆమనగల్లు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జడ్పిటిసి అనురాధపత్యనాయక్, మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము ముఖ్య అతిథులుగా హాజరై నివాళులు అర్పించారు. పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె తెగువ, ధైర్య సాహసాలను జ్ఞాప్తి చేసుకుని కొనియాడారు. అనంతరం స్థానిక రజక సంఘం ప్రతినిధులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో నాగిళ్ళ జగన్, నాగిళ్ళ గిరి, రమేశ్‌నాయక్, నిరంజన్‌గౌడ్, నాగిళ్ళ బుచ్చయ్య, అప్పం శ్రీను, దోనాదుల కుమార్, ఉప్పల రాములు, అయోధ్య, రూపం వెంకట్‌రెడ్డి, సయ్యద్ ఖలీల్, ఎనుముల రమేశ్, రమేశ్‌నాయక్, రంజిత్‌కుమార్, కమటం వెంకటయ్య, నాగిళ్ళ లింగం, రమేశ్, పబ్బతి శ్రీను, జయరాంనాయక్, పూసలి భాస్కర్ ఉన్నారు.

శంషాబాద్ మండలంలో

శంషాబాద్ సెప్టెంబర్10,ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ పోరాటంలో మడమ తిప్పని పోరాటం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ అని శంషాబాద్ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పాలమాకుల గ్రామంలోని ఆమె విగ్రహం వద్ద జయమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ..తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకురి నుండి విముక్తి కోసం తెలంగాణ ప్రజల తరపున పోరాడిన స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె చేసిన సేవలను స్మరించుకోవాలని సూచించారు. ఐలమ్మ జయంతి వర్ధంతిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంచే దగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పాలమాకుల సింగిల్ విండో చైర్మన్ శ్రావాణ్ గౌడ్, శంషాబాద్ కౌన్సిలర్ పెద్దతుప్పర ఉపసర్పంచ్ వెంకటయ్య, టిఆర్ఎస్ నాయకులు టి.దాసు, సురేష్, నరసింహ, గౌతమ్, అశోక్, అంజయ్య, పోచయ్య, లక్ష్మయ్య గౌడ్, చెన్నకేశవ, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ మండలంలో

మొయినాబాద్ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : తెలంగాణ ప్రాంతంలో దోరల అరాచకాల పై సమర శంకం పూరించి సమరం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అన్ని అన్నారు, ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగారి రాజు అన్నారు, శనివారం చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా మొయినాబాద్ మండల కేంద్రంలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మండల రజక సంఘం మండల అద్యక్షుడు వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధింతి కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు ఐలమ్మ చిత్ర పటాలకు నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో ఎబిఎస్ రాష్ట్ర అద్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్, రజక సంఘం అభివృద్ధి సంఘం చేవెళ్ల డివిజన్ అద్యక్షులు, కార్యదర్శి విక్రమ్, మండల ఉపాద్యాక్షులు చాకలి శ్రీనివాస్, రామగళ్ల గిరిబాబు, చాకలి శ్రీనివాస్, చాకలి నవీన్, విజేయ్, నారం రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మోహన్ రెడ్డి, తధితరులు పాల్గొన్నారు అదే విధంగా తెలంగాణ సాయూధ రైతాంగ పోరాట యోదురాలు చాలి ఐలమ్మకు ఉప్పరి శ్రీనివాస్ లసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అద్యక్షుడు, ఘనంగా నివాళ్లు అర్పించారు, శనివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అసైన్డ్‌భూమి సమితి జిల్లా నాయకులు, మండల నాయకులుమాల రాజు పాల్గొన్నారు,

షాద్‌నగర్‌లో

షాద్‌నగర్, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త) : సామాన్యుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి రజాకారులకు వ్యతిరేకంగా పోరాడి ఉక్కు మహిళగా చాకలి ఐలమ్మ చరిత్రల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయురాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ ఎంపీడీఓ కార్యాలయం ముందు ఉన్న ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ టీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి రాష్ట్రం సాధించుకున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ పోరాటయోధులను గౌరవించుకునే సంస్కృతి, సంప్రదాయం మనదని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఈగ వెంకట్ రాంరెడ్డి, రజక సంఘం అధ్యక్షుడు నందిగామ రామచంద్రయ్య, సింగిల్ విండో చైర్మన్ బక్కన్న యాదవ్, చిల్కమర్రి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఐలమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

సేవాలాల్ గుడి నిర్మాణానికి హేమంత్ రాథోడ్ విరాళం

చాకలిధని గుట్ట తండా వార్డు సభ్యుడికి విరాళం అందజేస్తున్న హేమంత్ రాథోడ్

నందిగామ సెప్టెంబర్10,ప్రభాతవార్త :
నందిగామ మండలం చాకలిధని గుట్ట తండాలో తండా వాసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న సంత్ సేవాలాల్ మహారాజ్, దుర్గామాత ఆలయాలకు బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పాత్లవత్ హేమంత్ రాథోడ్ తన వంతు సహాయంగా రూ.35వేలు వార్డు సభ్యుడు లింబ్యా నాయక్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా హేమంత్ రాథోడ్ మాట్లాడుతూ...గిరిజనుల ఆరాధ్య దైవంగా కొలిచే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, దుర్గామాత మరియమ్మల ఆలయ నిర్మాణాలకు విరాళం అందజేయడం తాను అదృష్టంగానే భావిస్తున్నామన్నారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు, ఆయన చూపిన మార్గం అనుసంణీయమన్నారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసి సేవా దృక్పథాన్ని చాటుకున్న హేమంత్ రాథోడ్‌ను గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులు, తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

పెద్దషాపూర్ ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యుల దృశ్యం

శంషాబాద్ సెప్టెంబర్10,ప్రభాతవార్త :
శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా జిల్లా రమేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. శనివారం గ్రామంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కె.నరసింహ, టి.నందు, ఎం.మల్లేష్ ,ప్రధాన కార్యదర్శిగా జిల్లా రాము, జిల్లా శ్రీనివాస ముదిరాజ్, కోశాధికారిగా జిల్లా మల్లేష్, జాయింట్ సెక్రటరీగా ఉప్పరి సురేష్ ఎన్నికయ్యారు. ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని శంషాబాద్ మండలం మాజీ ఎంపిపి పెద్ద షాపూర్ ఎంపిటిసి సభ్యుడు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, టిఆర్ఎస్ నాయకులు జిల్లా జగదీష్ ముదిరాజ్, సన్మానించారు. సలహాదారులుగా జిల్లా హరిచందర్ ముదిరాజ్, చెక్కల ఎల్లయ్య, గణేష్, గోవర్ధన్ ,మహేందర్, సత్యనారాయణ, మల్లేష్, కృష్ణ, టి.కృష్ణ, సత్తయ్య, రాములు, రాజు, వ్యవహరిస్తారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

సిఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న సర్పంచ్

తలకొండపల్లి సెప్టెంబర్10,ప్రభాతవార్త : సిఎం సహాయనిధి పేదల వరంగా మారిందని సర్పంచ్ వరలక్ష్మీ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పసునూరి భాగమ్మకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 60వేల చెక్కును సర్పంచ్ వరలక్ష్మీ రాజేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు ,తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథులు

షాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :
వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా షాబాద్ మండల కేంద్రంలో వాడవాడలో గణనాథులకు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. విఘ్నులు తొలగించాలంటూ ప్రజలు, యువకులు శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించినంతరం నిమజ్జనానికి తరలివెళ్లారు. షాబాద్ మండల కేంద్రంలో గణేష్ చౌక్ వద్ద లడ్డును ఎంపీటీసీ కుమ్మరి చెన్న రూ.6లక్షల11వేలకు, శివాలయం వద్ద గల లడ్డును రూ.1లక్ష70వేలకు దండు రాహుల్ లడ్డూను దక్కించుకున్నారు.

సమాజంలో వెలుగులు నింపేది ఉపాధ్యాయులే

ఉత్తమ ఉపాధ్యాయుడు బాల్‌రాజ్‌ను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

షాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :
సమాజంలో అజ్ఞానం అనే చీకటిని తొలగించి వెలుగులు నిపేది ఉపాధ్యాయులేనని, పవిత్రమైన వృత్తికి న్యాయం చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు నానాజిపురం లింగం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ముదిరాజ్ భవన్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుడు బాల్‌రాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే ఉపాధ్యాయులు మనకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారన్నారు. క్రమశిక్షణతో విద్యను పూర్తి చేసుకుని జీవితంలో సముచిత స్థానంలో స్థిరపడ్డప్పుడే తల్లిదండ్రులకు, గురువులకు సంఘంలో గౌరవం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉంచి వారిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలన్నారు. సమాజంలో చెడును పారద్రోలడంలో కీలకంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దె బాధ్యత ఉపాధ్యాయులేనన్నారు. విద్యార్థులు మంచి కావాలన్న, చెడు కావాలన్న ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ పర్వేద నర్సింలు, వెంకటయ్య, జనార్దన్, పురుషోత్తం, సత్యనారాయణ, రాంచెంద్రయ్య, శేఖర్, వేణు తదితరులు ఉన్నారు.

చేవెళ్ల మండల కేంద్రంలోని రచ్చబండ వినాయకుడి మొదటి లడ్డును వెలంపాటలో 20,21,000ల రూపాయలకు చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవక వెంకట్‌రెడ్డి సమతలు వెలం పాటలో దక్కించుకున్నారు.(చేవెళ్ళ – ప్రభాతవార్త)

రెండు లక్షల 55వేల 555రూపాయలు పలికిన మధురానగర్ లడ్డు

లడ్డును స్వాధీనం చేసుకున్న నాగరాజు యాదవ్

శంషాబాద్ సెప్టెంబర్10,ప్రభాతవార్త :
శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని మధురానగర్ వీధి నెంబర్ 15లో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేశుని లడ్డూను సాతంరాయి గ్రామానికి చెందిన వి.నాగరాజు యాదవ్ 2లక్షల 55వేల 555రూపాయలకు సొంతం చేసుకున్నారు. ఇదే వినాయక మండపంలోని చిన్న లడ్డును మధురానగర్‌కు చెందిన దండు నిహాల్ ఒక లక్ష నలభై వేల రూపాయలకు వేలం పాటలో సొంతం చేసుకున్నారు. తొమ్మిది రాత్రులు గణేశునికి పూజలు నిర్వహించి అన్నదానం చేసిన అనంతరం వినాయక నిమజ్జనాన్ని చేశారు. తొమ్మిది రోజుల పాటు స్వామివారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వట్టేల శ్రీరాములు యాదవ్, గణేష్, వీరేశం, ఈదుల నరసింహ గౌడ్, ప్రభాకర్, నాగేశ్వరరావు, అశోక్, ధనరాజ్, బసంత్ కుమార్, విరాట్, శేఖర్ యాదవ్, మల్లేష్, రవి, దామోదర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, బల్వంత్ రెడ్డి, కృష్ణ, సురేష్, పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్ఐ వెంకటేష్

తలకొండపల్లి సెప్టెంబర్10,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం స్థానిక ఎస్ఐ వెంకటేష్ దర్శించుకున్నారు. అనంతరం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడిని దర్శించుకున్నారు. గ్రామంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలకు ఏలాంటి అవరోధం ఏర్పడకుండా నిమజ్జనం పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీశైలం ,మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఎంపిటిసి రవి, లక్ష్మయ్య, శంకర్, మల్లేష్, రమేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మహా గణపతి పూజలో శ్రీనివాస్ యాదవ్

అన్నదానం చేస్తున్న శ్రీనివాస్ యాదవ్, తదితరులు

తలకొండపల్లి సెప్టెంబర్10,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని శీకుముంతల గ్రామంలో మహా గణపతి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ,ఎస్ఐ వెంకటేష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నరోత్తం రెడ్డి, బాల కుమార్ గౌడ్, వెంకటయ్య, గిరి ,రాజు, నాని, దర్శన్, చెన్నారెడ్డి, పర్వతాల్ యాదవ్, బాలకృష్ణ, శేఖర్, మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహింపల్లి గ్రామంలోని వినాయకుడి మొదటి లడ్డును రిటైర్డ్ టీచర్ బాల్‌రెడ్డి 2,19,000 వెయిలకు, రెండవ లడ్డును బండారి విఠల్‌రెడ్డి 1,00,000 రూపాయలకు వెలం పాటలో దక్కించుకున్నారు. వెలం పాటలో దక్కించుకున్న లడ్డును సర్పంచ్ ఎన్ను మంజూల జంగారెడ్డి అందజేశారు.
(చేవెళ్ళ – ప్రభాతవార్త)

ఆర్టీసీని ప్రోత్సహించండి

- డిపో మేనేజర్ సురేఖ

కొందుర్గు, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త) :
ప్రయాణీకులు రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ బస్సులోనే ప్రయాణించుటకు ప్రోత్సహించాలని షాద్‌నగర్ డిపో మేనేజర్ సురేఖ కోరారు. ప్రజల వద్దకు ఆర్టీసీ అనే కార్యక్రమంలో భాగంగా కొందుర్గు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రయాణీకుల సౌకర్యం కోసమే ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను నడుపుతుందని ప్రజలందరూ వీధిగా బస్సులోనే ప్రయాణించి ఆర్టీసీ సంస్థ పురోగతికి సహకరించాలని మేనేజర్ కోరారు. కొందుర్గు నుంచి నవాబుపేట్‌కు వెళ్లే బస్సులను గంగన్నగూడెం మీదుగా వెళ్లాలని గంగన్నగూడెం గ్రామస్తులు గొల్ల శేఖర్, గోపాల్‌రెడ్డిలు డిపో మేనేజర్‌ను కోరారు. పర్వతాపూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన దర్గా వెంకటేష్ కోరారు. లాలాపేట గ్రామానికి మధ్యాహ్నం వేళ బస్సు నడపాలని కమ్మరి రాములు అనే ప్రయాణీకుడు కోరారు. అలాగే బస్టాండ్ వెనుకాల ప్రారంభించిన మరుగుదొడ్లను వాడుకునేందుకు నీటి సౌకర్యం కల్పించాలని, పార్కింగ్ పాయింట్ ఏర్పాటు చేసి కంట్రోలర్‌ను నియించి బస్టాండ్‌లోకి బస్సులు వచ్చేలా చూడాలని కొందుర్గు మాజీ ఎంపీటీసీ కావాలి యాదయ్య, మాజీ సరప్రంచి బి.వెంకటయ్య, జర్నలిస్టు కృష్ణయ్యగౌడ్ , నాయకులు జిల్లెళ్ల ప్రభుదాసు, భీమారం మారయ్య, రాయికంటి రామస్వామి, సత్యనారాయణ, అంజయ్య తదితరులు మేనేజర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆమె వెటనే మరుగుదొడ్లను బస్టాండ్‌ను పరిశీలించారు. సమస్యలున్నంటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తాని చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ ఆనందరావు, సిబ్బంది, బూషన్, అర్జున్‌కుమార్, వెంకటేష్, వెంకటయ్య, విధ పార్టీల నాయకులు, ప్రయాణీకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిపో మేనేజర్ సురేఖ

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడమే లక్ష్యం

-మంత్రి ఆదేశాలతో హేతుబద్ధీకరణపై సమీక్ష

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ డిఎంహెచ్ఓ శ్రీనివాస్

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:
ఆసుపత్రుల్లో 24 గంటల పాటు కాన్పులు జరిపించేందుకు సిబ్బంది సహాయక చర్యల్లో ఉండాలని మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని జిల్లా ఆసుపత్రిలో శనివారం ఆయన వైద్య సేవలపై వైద్యులు, సిబ్బంతితో సమన్వయ సమావేశం జరిపారు. రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు డిఎంహెచ్ఓ పలు అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. మాతా ఆరోగ్య సేవల బలోపేతం, సిబ్బంది హేతుబద్ధీకరణపై ఆయన సమీక్షించారు. 24/7 సిహెచ్‌సీ, ఎహెచ్‌సీలలో కాన్పులు నిర్వహించడానికి ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు సహాయక చర్యలల్లో ఉండాలని స్పష్టం చేశారు. మేడ్చల్ జిల్లాలో సి-సెక్షన్‌లను ఎలాగైనా తగ్గించాలని మంత్రి హరీష్‌రావు ఆదేశించారని, గైనకాలజిస్ట్, అనస్థీషియా, వైద్యులకు, అవాంఛనీయ సిజేరియన్‌లను తగ్గించడం, ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. గర్భిణీస్త్రీలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కృషి చేయాలని, యువతులు సాధారణ ప్రసవాలపై మొగ్గు చూపేలా నవల నొప్పిలేకుండా ప్రసవాలు చేసే విధానాలను అన్వేషించాలని సిబ్బందిని కోరారు. ప్రసవించిన తొలి గంటలలో తల్లి పాలు గోల్డెన్ అవర్ అని ఈసమయంలో తల్లి, అప్పుడే పుట్టిన బిడ్డ ఇద్దరి ఆరోగ్యాన్ని కాపాడుతుందని, వ్యాక్సిన్ పనిచేస్తుందని ఆరోగ్యాన్ని ఎక్కుం కాలం కాపాడుతుందని పేర్కొన్నారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణంలో ఎఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలన్నారు. ఈసమావేశంలో జిల్లా ఆరోగ్య సేవల సమన్వయకర్త (డిసిహెచ్ఎస్) డాక్టర్ కోట్యానాయక్, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ నారాయణరావు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

గణపతి లడ్డూ ధర రూ. 3.80 లక్షలు

మేడిపల్లి పి అండ్ టి కాలనీ మహిపాల్‌రెడ్డికి అందజేస్తున్న తూంకుంట్ల శ్రీధర్‌రెడ్డి

మేడిపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:
పీర్జాదిగూడ నగరంలోనే తొలిసారిగా పి అండ్ టి కాలనీ గణపతి లడ్డూ అత్యధిక ధర పలికింది. పీర్జాదిగూడ నగర మేడిపల్లి 13వ డివిజన్ పి అండ్ టి కాలనీలో నవరాత్రులు పూజలందుకున్న లంబోధరుడి లడ్డూకు వేలం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ తూంకుంట్ల ప్రసన్నలక్ష్మి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన లడ్డూ వేలంలో మహిపాల్‌రెడ్డి రూ. 3.80లక్షలకు దక్కించుకున్నారు. కాగా, కలశం, లడ్డూకు జరిగిన వేలం అనంతరం లడ్డూ, కలశాన్ని దక్కించుకున్న వారికి కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి శ్రీధర్‌రెడ్డి వాటిని అందజేశారు. ఈ సందర్భంగా వేలంపాటలో పాల్గొన్నవారికి, కాలనీవాసులకు ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు తూంకుంట్ల శ్రీధర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు నగేష్, గణపతి నవరాత్రి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు

ఆమనగల్లు, సెప్టెంబర్10, ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం తెరాస సర్కారు దేశంలో ఎక్కడా అమలు కానీ పథకాలను అమలు చేస్తుందని ఆయన కొనియాడారు. మండల పరిధిలోని పోలెపల్లి గ్రామానికి చెందిన భగవాన్‌రెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం తన నివాసంలో అందజేశారు. అనంతరం టిఆర్ఎస

సాగునీటి కాల్వల మరమ్మతు పనులు చేపట్టాలి: ఎంపిపి

కాచవాని సింగారంలో సాగునీటి కాల్వకత్వాలను పరిశీలిస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:
మండలంలోని కాచవాని సింగారంలో సాగునీటి కాల్వలపై ఉన్న కత్వాలు తెగిపోయిన పట్టించుకునే వారే కరువయ్యారని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారంలో శనివారం ఎంపీపీ, స్థానికనాయకులతో కలిసి పర్యటించారు. గ్రామంలోని చౌదరి కత్వా వెంబడి పర్యటించి సాగునీటి కాలువ స్థితిగతులను పరిశీలించారు. కత్వాపై ఉన్న పై కప్పులతో పాటు కాలువలకు గండ్లు పడిన, కాల్వలో కురుకుపోయిన మట్టిని, ముళ్ల పొదలను తొలగించేవారే లేరని ప్రభుత్వానికి ఎన్ని మార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఎంపీపీ ఆవేదన వ్యక్తం చేశారు. మూసీనది శుద్ధీకరణతో పాటు నీటిని తాగేవిధంగా శద్ధీ చేస్తామని అందుకుగాను వెయ్యి కోట్లు కేటాయిస్తున్నట్లు టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చిందే తప్పా ఎక్కడ అమలు చేసినా పాపానా పోలేదని అన్నారు. ఇకనైన ప్రభుత్వం స్పందించి ఘట్‌కేసర్ మండలంలోని సాగునీటి కాల్వల మరమ్మత్తు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ, వార్డు సభ్యురాలు మట్ట లలిత స్థానిక నాయకులు ప్రభంజన్ గౌడ్, బస్వరాజ్ గౌడ్, రత్నాకర్, కోటగిరి ప్రవీణ్, వర్కల శివరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.4లక్షలు పలికిన రాళ్లగూడ వినాయకుడి లడ్డు

లడ్డును కైవసం చేసుకున్న మాదిరెడ్డి శివారెడ్డి

శంషాబాద్ సెప్టెంబర్10,ప్రభాతవార్త :
శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని రాళ్లగూడ రాఘవేంద్ర కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను చిన్న మాదిరెడ్డి శివారెడ్డి నాలుగు లక్షల ఒక వెయ్యి రూపాయలకు సొంతం చేసుకున్నాడు. హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద నవరాత్రి పూజల అనంతరం వినాయకుడి లడ్డూను వేలం వేశారు. వేలం పాటలో పలువురు భక్తులు లడ్డు కోసం పోటి పడగా నాలుగు లక్షల ఒక వెయ్యి రూపాయలకు శివారెడ్డి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు ఎం. వెంకట్రాంరెడ్డి, కూడా ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎం. జగన్ మోహన్ రెడ్డి, ఎస్ జంగారెడ్డి, ప్రదీప్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. లడ్డును గత కొన్ని సంవత్సరాలుగా వరుసగా స్వంతం చేసుకుంటున్న శివారెడ్డిని పలువురు అభినందించారు.

సామూహిక శ్రీమంతాలు... అక్షరాభ్యాసాలు

శంషాబాద్ సెప్టెంబర్10,ప్రభాతవార్త :
శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాలను మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ దంపతులు నిర్వహించారు. తన వార్డు పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఎంతో సంతృప్తి లభిస్తుందని బండి గోపాల్ యాదవ్ పేర్కొన్నారు. పలువురు మహిళలకు చీర సారే పెట్టి సామూహిక శ్రీమంతాలు నిర్వహించగా చిన్నారి బాలబాలి కలకు అన్న ప్రాసన అక్షరాభ్యాసాన్ని ఘనంగా చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వినాయక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

తలకొండపల్లి సెప్టెంబర్10,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో నిర్వహించిన వినాయక పూజలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం చీపునుంతల గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్న తర్వాత లడ్డు వేలం పాటలో పాల్గొన్న భక్తుడిని ప్రత్యేకంగా సన్మానించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉంటే గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. దైవభక్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి, బాల కుమార్, జగన్ రెడ్డి, అది సర్పంచ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

షాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :
ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని షాబాద్ ఇన్స్పెక్టర్ ఆశోక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గల మహేశ్వరం గురుకుల పాఠశాలలో ఈ నెల 11 వరకు స్వచ్ఛ గు రుకులం వారోత్సవాల్లో భాగంగా మహేశ్వరం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, షాబాద్ సర్పంచ్ సుబ్రమణ్యేశ్వరీలతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈ నరేందర్, విద్యార్థినులు తదితరులు ఉన్నారు.

షాబాద్‌లో గురుకులంలో మొక్కలు నాటుతున్న ఇన్స్పెక్టర్ ఆశోక్

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: మంత్రి

-వైద్య పరికరాల సరఫరా..24 గంటల సేవలకు నిర్ణయం

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:
ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్.మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం కమిటీ సమావేశం శనివారం స్థానిక ఎమ్మెల్యే-మంత్రి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కమిటీ సభ్యులు పలు అంశాలపై చర్చించి అవసరమైన తీర్మాణాలు చేశారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు, ఓపిడి, ఐపిడి రోగుల వైద్య సేవలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలు, వ్యాధి నివారణ, టీకా కార్యక్రమాలు, నిధుల వినియోగం, పరికరాలు, మందుల సరఫరా తదితర అంశాలపై చర్చించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి స్థల సేకరణ చేయాలని రెవెన్యూ అధికారులకు ప్రతిపాదనలు పంపించామని, డాక్టర్ల కొరత లేకుండా చూస్తామని మంత్రి తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటల పాటు చికిత్స అందాలని అర్ధరాత్రి అత్యవసర సమయంలో వచ్చే గర్భిణీలకు ఇక్కడే కాన్పులు చేయాలని, వివిధ పరీక్షల కోసం రోగులకు బయటకు పంపకూడదని పరికరాలకు మరమ్మత్తు పనులు చేపట్టాలని కమిటీ తీర్మాణం చేసింది. మూడు నెలలకు ఒక సారి జరగాల్సిన కమిటీ సమావేశం కోవిడ్ కారణంగా సంవత్సరం తర్వాత నిర్వహించారు. మంత్రి వెంట అధికారపార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు రావడంతో స్థలం లేక అధికారులు కూడా సమావేశం బయటనే ఉండిపోయారు. కమిటీ సభ్యులు

ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

మాత్రమే సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా కొందరు అనధికారికంగా మంత్రి వెంట ఉన్నారు. ఈసమావేశంలో మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, వైస్‌చైర్మన్ పూస వెంకటేశ్, డిఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ నారాయణరావు, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.కోట్యానాయక్, మున్సిపల్ కమీషనర్ ఎన్. వసంత, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ వార్డుసభ్యురాలు అబ్బగోని మీనా గౌడ్, వైద్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

యాలాల సెప్టెంబరు 10,ప్రభాతవార్త :
ఆరోగ్యకరమైన భవిష్యత్తు తరాల నిర్మాణం కోసం ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని యాలాల ఎంపిపితాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా పేర్కొన్నారు. అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు పౌష్టిక ఆహారంపై గర్భిణీలకు పూర్తి స్తాయిలో అవగహాణ కల్పించాల్సి అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎంపిపి బాలేశ్వర్ ఆద్వర్యంలో శనివారం యాలాల మండల పరిషత్ కార్యలయ ఆవరణలో పోషణ అభియాన్, పోషణమాసం కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమాంతాలు, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని 37 గ్రామ పంచాయతీలనుంచి అంగన్‌వాడి కార్యకర్తలు గర్భిణీ మహిళలను తీసుకువచ్చారు. సుమారు ఒక వందకు పైగా గర్భిణీలు కార్యక్రమంలో పాల్గొనగా హాజరైన ప్రతి ఒక్క గర్భిణీస్త్రీలకు ఎంపిపితో పాటు అథితులుగా విచ్చేసిన తాండూరు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సునితా సంపత్, పెద్దెముల్ ఎంపిపి అనురాధ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దీపానర్సిములు, ఐసిడిఎస్ డిడబ్ల్యూఒ లలితకుమారి, వైస్ ఎంపిపి రమేష్, సిడిపిఒ రేణుకా, కో అప్షన్ సంఘం అధక్ష్యులు అక్బర్ బాబా తదితరలు సాంప్రదాయంగా వస్తున్న సీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓ వైపు అధికారులు మరో వైపు ప్రజాప్రతినిధులు గర్భిణీ స్త్రీలకు చీర సారెలు, పూలు పండ్లు గాజులను అందించి చేసిన సీమంత కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపారు. ఇక్కడ జరిగిన సీమంత కార్యక్రమం పుట్టింట్లో ఆడపడుచులకు చేసే సీమంతం కార్యక్రమాన్ని తలపించింది. అనంతరం ఎంపిపి, జిల్లా గ్రంథాలయ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, డిడబ్ల్యూఒ తదితరులు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటేనే ఆరోగ్యకరమైన పిల్లలకు జన్మనిస్తారని తెలిపారు. పోషక ఆహార లోపం ఉంటే పుట్టబోయో బిడ్డలు అంగవైకల్యంతో పాటు బలహీనంగా పుడుతారని వారు తెలిపారు. రానున్న తరాల్లో మంచి ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి అందుబాటులో ఉండే పౌష్టిక ఆహారాన్ని తినాలన్నారు. ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడి కేంద్రాల నుంచి అందించే పౌష్టిక ఆహారాన్ని అందరూ సద్వినియోగం చేయాలని వారు సూచించారు. తెలంగాణ సర్కార్‌లో గర్భిణీల కోసం వివిధ పథకాలు చేపట్టి ఆరోగ్యమైన భవిష్యత్ తరాల సమాజ నిర్మాణానికి ఎంతో కృషి చేస్తోందని వారు కొనియాడారు. ముఖ్యంగా ఐసిడిఎస్ అంగన్‌వాడి కార్యకర్తలు పౌష్టిక ఆహారం అందివ్వడంలో మరింత శ్రద్ధ వహించాలని వారు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం పట్ల పూర్తి అవగహాణ కల్పించే భాద్యత అందరిపై ఉందన్నారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన కర్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అథితులను మండల పరిషత్ తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వివిధ గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు, నాయకులు వడ్డె రాములు, లాలుముదిరాజ్, శేఖర్‌రెడ్డి, రఘు, క్రిష్ణ, ఆకుల బస్వరాజ్, ఆశన్న, వెంకటయ్య శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదింటి తల్లులకు పెద్దకొడుకు కెసిఆర్ : ఎమ్మెల్యే

నందిగామ సెప్టెంబర్10,ప్రభాతవార్త :
పేదింటి తల్లులకు పెద్దకొడుకు సిఎం కెసిఆర్ పెద్ద కొడుకు లాంటి వాడని, ఆసరా పింఛన్లతో పెద్దల ఆత్మగౌరవం పెంపొందుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామ శివారులో నాట్కో హైస్కూల్ సమావేశమందిరంలో రంగాపూర్, చాకలిధనిగుట్ట తండా గ్రామ పంచాయతీల్లోని అర్హులైన వారందరికి నూతన ఆసరా పింఛన్ల కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...75 ఎళ్ల స్వాతంత్ర చరిత్రలో ఎవరు చేయని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సబండ వర్గాలకు మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా అర్హులందరికి ఆసరా పింఛన్లు అందిస్తుందని తెలిపారు. అంతకుముందు నందిగామ, మేకగూడ గ్రామాల్లో అర్హులైన వారందరికి పింఛన్ కార్డులను పంచారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, ఎంపిపి ఎం. ప్రియాంక, వైస్ ఎంపిపి ఎం. మంజుల ,మాజీ ఎంపిపి ఎం. శివశంకర్ గౌడ్, సర్పంచ్‌లు జిల్లెల వెంకట్ రెడ్డి, ఎనుగొండ రమేష్ గౌడ్, జెట్టావత్ రాజు నాయక్, పాండురంగారెడ్డి, ఎంపిడివో బాల్ రెడ్డి, ఉప సర్పంచ్ విస్లావత్ రాణి, టిఆర్ఎస్ నాయకులు తోట చంద్రయ్య మూడావత్ తులసిరాం, కిషన్ నాయక్, రాజ్యలక్ష్మీ, తోట మహేందర్, కల్వకోలు శేఖర్ గౌడ్, విజయ్ నాయక్, జింకల చంద్రశేఖర్, ఆవుల అంజనేయులు, గోవు నర్సింలు, సోమ్లానాయక్, ఎం. రవిందర్ నాయక్, ఎఎంసి డైరెక్టర్ గోపాల్ నాయక్, కార్యదర్శులు శ్రీనివాస్‌చారి, టిఆర్ఎస్ కార్యకర్తలు, ఆసరా ఫించన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

రంగాపూర్‌లో ఆసరా ఫించన్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారించాలి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి.

షాద్‌నగర్, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త) :
ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలలు పూర్తిగా సమస్యలతో నిండిపోయాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలల దుస్థితి అధ్వాన్నంగా తయారైందని, పాఠశాలల్లో కనీసం చాక్‌పీస్‌లు కొనే పరిస్థితి లేదని ఆయన మండి పడ్డారు. సమగ్ర శిక్షపథకం ద్వార పాఠశాలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60 శాతం, 40 శాతంగా నిధులు విడుదల చేయాలి కాని ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయ్యడం లేదని, దీంతో పాఠశాలల్లో కనీస అవసరాలను తీర్చుకోలేని స్థితిలో విద్యావ్యవస్థ కుంటుపడుతుందని ఆయన మండి పడ్డారు. పాఠశాలల్లో అటెండర్లు, స్కావెంజర్లు లేక ఉపాధ్యాయులే గదులను శుభ్రం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ డీప్యూటేషన్ ద్వార పేద పిల్లలకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. 317జీఓ ద్వార స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, ఏయిడెడ్ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని, స్పాజ్ బదిలీలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య, బిజిలి సత్యం, యూటీఎఫ్ నాయకులు శేఖర్‌గౌడ్, కృష్ణ, బాలయ్య, చంద్రశేఖర్, సురేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి.

అభివృద్ధి, సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

లబ్దిదారులకు పింఛన్ కార్డులు అందజేసుత్న ఎమ్మెల్యే

కొత్తూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :
అభివృద్ధి, సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యంగా పయనిస్తున్నారని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తెలిపారు. కొత్తూర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మధుసూదన్‌రెడ్డితో కలిసి శనివారం లబ్దిదారులకు నూతన ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేశారు. కార్డులు పొందిన వారు కొత్తూర్ మండలంలోని తీగాపూర్ 22మందికి, మల్లాపూర్ 35, గూడూరు 11, మక్తగూడ10, మల్లాపూర్ తండా 8మంది లబ్దిదారులకు నూతన ఆసరా పెన్షన్ లబ్దిదారులకు కార్డులు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ....అభివృద్ధి సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. దివ్యాంగులకు నెలకు రూ.3016, వృద్ధులు, వితంతువులకు, ఇతర కేటగిరీల వారికి రూ.2016 చొప్పున అందిస్తున్నామన్నారు. పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను చేయడంతో పాటు వారి ఆత్మగౌరవం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా అత్యుత్తమ సంక్షేమ,అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని కొనియాడారు.

ఘనంగా అమ్మవారి తోట కాలనీ వినాయక ఉత్సవాలు

యాచారం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని అమ్మవారి తోట కాలనీలో విఘ్నేశ్వర ఉత్సవాల్లో భాగంగా శనివారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు తెలుగుమల్ల అనిత రవీందర్, మండల రైతు సమన్వయ సమితి చైర్మన్ కొంగల జోగిరెడ్డి, ఉపాధ్యాయులు మరాఠీ యాదయ్య, విశ్రాంత ఉద్యోగి చిట్టిమల్లు శాంతయ్య, భూపతి బుగ్గ రాములు తెలుగుమల్ల యాదయ్యలు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా చందాలు లేకుండా వినాయక ఉత్సవాలు జరపడం ఎంతో అభినందనీయమన్నారు. సాంప్రదాయబద్ధంగా సంస్కృతిని కాపాడుకునే పండుగ అని గుర్తు చేశారు. ఉత్సవాలకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మరాఠి వివేక్, శెట్టిమల్ల శ్రీకాంత్, పంబాల శివాజి, చెట్టిమల్ల శ్రీనాథ్, తెలగమల్ల ప్రశాంతం, మహేష్, కర్ణ, శివ, వంశీ పాల్గొన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మరాఠి యాదయ్య, చెట్టిమల్ల శాంతయ్య

తాండూర్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

తాండూర్ టౌన్ సెప్టెంబర్10,ప్రభాతవార్త :
తెలంగాణ తెగువను చాటి, నిరుపేద గుండెల్లో నిలిచిన తెలంగాణ వీరనారి ఐలమ్మ అని రాష్ట్ర బిసి కమిషన్ మెంబర్ శుభప్రద్ పటేల్ అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా తాండూర్ రజక సంఘం సభ్యుల పిలుపు మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ...తెలంగాణలో ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. తెలంగాణ వీరనారి ఐలమ్మ పోరాట పటిమకు తగిన గౌరవం దక్కిందన్నారు. సిఎం కెసిఆర్ ఐలమ్మ జయంతి అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం గొప్పవ విషయమని చెప్పారు. ఆనాటీ సాయుధ రైతాంగ పోరాటంలో దోరల గడీలను చాకలి ఐలమ్మ గలగలాడించారన ఆమె సేవలను కొనియాడారు. త్వరలో వికారాబాద్ జిల్లాలో బిసి స్టడీ సెంటర్లు ప్రారంభిస్తున్నట్లు శుభప్రద్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, తాండూరు మున్సిపల్ కౌన్సిలర్లు రాము, బోయ రవి, బిసి రాజ్ కుమార్, సునీత, సంపత్, బిసి నాయకులు శుకుర్, నాయకులు భాను, బాలు చారి, శ్రీశైలం, రాము, విజయ్, తాండూర్ రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక లడ్డును కైవసం చేసుకున్న సర్పంచ్ హైదర్

రేగొండిలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దేముల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:
11 రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు నిమజ్జనానికి సిద్ధమైన సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో వినాయక లడ్డును సర్పంచ్ హైదర్ కైవసం చేసుకున్నాడు. పెద్దేముల్ మండలం రేగొండిలో 11 రోజుల పాటు వినాయకుడు పూజలందుకుంటు శనివారం నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంలో సర్పంచ్ హైదర్ రూ.23,600లకు దక్కించుకున్నాడు. గత ఏడాది కూడా రూ. 22 వేలకు సర్పంచ్ హైదర్ లడ్డును కైవసం చేసుకున్నాడు. కైవసం చేసుకున్న లడ్డును గ్రామ ప్రజలకు పంపిణీ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మతాలు వేరైన మానవత్వం ఒకటేనని, భక్తికి కులమతాలు అడ్డురావని, అందుకు ఉదహరణగా సర్పంచ్ హైదర్ అని అన్నారు. ప్రతి యేటా వేలంలో దక్కించుకున్న లడ్డుతో పాటు అన్నదానం నిర్వహిస్తున్న సర్పంచ్ హైదర్ అభినందనీయులని కొనియాడారు.

గ్రంథాలయాల అభివృద్ధికి తనవంతు కృషి

-జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుశీల్‌కుమార్ గౌడు



జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా

యాలాల సెప్టెంబరు 10,ప్రభాతవార్త :
గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుశీల్‌కుమార్‌గౌడు (రాజుగౌడు) పేర్కొన్నారు. శనివారం యాలాల మండల టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రంథాలయ చైర్మన్ రాజుగౌడుకు పన్మాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ నూతనంగా జిల్లా గ్రంథాల చైర్మన్ ఎన్నికైన రాజుగౌడును ఎంపిపి బాలేశ్వర్ గుప్తా, మండల పార్టీఅధ్యక్షులు రవీందర్‌రెడ్డి, మండల నాయకలు శాలువా పూలమాలలో ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తనకు చైర్మన్ పదవి దక్కడంలోకీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పటిష్టతతో పాటు మరోసారి రోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకుశాయశక్తులా పనిచేస్తానన్నారు. ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా, పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డిలు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో యువతకు పెద్ద పీఠ వేయడం జరుగుతోందన్నారు. పార్టీ పటిష్టతకు కృషి చేసిన వారికి పదవులు దక్కుతాయనడానికి గ్రంథాలయ చైర్మన్ ప్రత్యేక ఉదాహరణ అని వారు పేర్కొన్నారు. తెలంగాణసర్కార్ మహిళలకు, రైతులను ఆదుకోవడంతోపాటు ,విద్యా, వైద్యం ,అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దూసుకెళ్తున్న వైనాన్ని వారు వివరించారు. ఈ కార్యక్రమంలోమండల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొని గ్రంథాలయ చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు.

ప్రతి ఒక్కరూ చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

కొడంగల్ రూరల్, సెప్టెంబర్, 10 (ప్రభాతవార్త)ః
ప్రతీ ఒక్కరూ వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని రజక సంఘం, అంబేద్కర్ యువజన సంఘం, సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, అంబేద్కర్ చౌరస్తాలో రజక సంఘం మండల అధ్యక్షుడ